## లింగాల భిక్షపతి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, జూలై 31: ఇటీవలే మరణించిన కొత్తపేట మాజీ సర్పంచ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు లింగాల భిక్షపతి గౌడ్ కుటుంబ సభ్యులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. భిక్షపతి గౌడ్ కుమారుడు అంజన్‌కుమార్‌తో పాటు సోదరులు లింగాల నాగేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్ తదితరులు కలిసి పరామర్శించారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వాయిదా పడిన 'వికలాంగులకు చేయూత'

మలక్‌పేట, జూలై 31: వికలాంగుల సంక్షేమ, సహకార శాఖ కార్యాలయంలో వికలాంగుల సమస్యలను తెలుసుకునేందుకు ఆగస్టు ఒకటిన ప్రారంభించతలపెట్టిన 'వికలాంగులకు చేయూత' ప్రోగ్రాంను సాంకేతిక కారణాలతో తాత్కాలికంగా వాయిదా వేయటం జరిగిందని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న 'డయల్ యువర్ చైర్మన్' ప్రోగ్రాం యథావిధిగా కొనసాగుతుందని పేర్కొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించేలా..


పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు వినతిపత్రం సమర్పిస్తున్న పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బోనగిరి మధు, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు.

- ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలి
- యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీలను నియమించాలి
- అసెంబ్లీలో ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యే హరీశ్‌రావుకు వినతి

ఎల్బీనగర్, జూలై 31: వర్షాకాలం నేపథ్యంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎల్బీనగర్ జోన్‌లోని హయత్‌నగర్, ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్ల ఉప కమిషనర్లు, ఎంటమాలజీ, ప్రాజెక్ట్ అధికారులతో హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఎల్బీనగర్ సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా, సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ సుజాత, సీనియర్ ఎంటమాలజిస్ట్ రజిని, పారిశుధ్య విభాగం డిప్యూటీ ఇంజినీర్లు నీలిమ, లావణ్య, మూడు సర్కిళ్ల ప్రాజెక్ట్ అధికారులు బలరాం, అశ్విని, విక్రాంత్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొని దోమల విషయంలో జాగ్రత్తపై ప్రజలను అప్రమత్తం చేయాలని నిర్ణయించారు. ప్రధానంగా దోమల ద్వారా వ్యాపించే చికెన్‌గున్యా, డెంగీ, మలేరియా వంటివి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాక్షన్‌ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. సేవా దృక్పథం కలిగిన విద్యార్థులను వలంటీర్లుగా ఎంపిక చేసుకుని ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు.

## ప్రశాంతంగా ముగిసిన అమ్మవారి ఉత్సవాలు


సైదాబాద్ పూసలబస్తీలో అమ్మవారి ఘటాల ఊరేగింపులో పాల్గొన్న నాయకులు

సైదాబాద్, జూలై 31: సైదాబాద్‌లోని శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహంకాళి బోనాల జాతర ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని సైదాబాద్ చేపల మార్కెట్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా సైదాబాద్ పూసలబస్తీకి చెందిన పసుపులేని అమర్‌నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపు ఎంతో వైభవంగా జరిగింది. సైదాబాద్ పురవీధుల్లో నిర్వహించిన ఘటం, ఫలహార బండ్ల ఊరేగింపు, పోతరాజుల విన్యాస్యాలు, శివసత్తుల పూనకాలు, తీన్మార్ స్టేపులు ప్రత్యేక ఆకర్షణతో ఆధ్యాత్మిక వాతావణంలో కొనసాగింది. అన్నదాన కార్యక్రమంలో శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ కమిటీ చైర్మన్ నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, కొత్తకాపు రవీందర్ రెడ్డి, అధ్యక్షులు కె.మల్లేశ్, కడారి రాంకుమార్, మాజీ కార్పొరేటర్ కె.సహదేవ్ యాదవ్, సంగోది పరమేశ్ కుమార్, బి.నర్సింహ, గౌలికర్ పూర్ణచందర్, కోళ్ల గోపి, దినేశ్, అశీష్ గౌలికర్ తదితరులు పాల్గొన్నారు.


సైదాబాద్ చేపలమార్కెట్‌లో అన్నదాన చేస్తున్న శ్రద్ధాబాద్ మార్కెట్ అసోసియేషన్ కమిటీ చైర్మన్, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ తదితరులు


ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ శశాంక

## నేడు సీఎం రాక.. ఏర్పాట్లు పరిశీలన

కందుకూరు, జూలై 31: నేడు మీర్‌ఖాన్‌పేట్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే జీరో సిటీతో పాటు స్కిల్ యూనివర్సిటీల శంకుస్థాపన.. బహిరంగ సభ ఏర్పాట్ల పనులను బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకతో పాటు ఆర్డీవో సూరజ్‌కుమార్, తాసీల్దార్ గోపాల్, రాష్ట్ర ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లాపరిషత్ మాజీ చైర్మన్ తీగల అనితారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తీగల కృష్ణారెడ్డి, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకుస్థాపనల అనంతరం బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మేయర్ చిరిగింత పారిజాత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మూల హన్మంత్‌రెడ్డి, అందుగుల సత్యనారాయణ, డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ ఎండీ అఫ్జల్ బేగ్, బేర బాకిషన్, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సరికొండ మల్లేశ్, పాండు, మదన్‌పాల్‌రెడ్డి, ఈర్లపల్లి శ్రీకాంత్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, గొర్రెంకల యాదయ్య, సొడపు వెంకటేశ్ గౌడ్, కృష్ణ, కవిత, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మీర్‌పేటలో ఆందోళనలు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేషరతుగా క్షమాపన చెప్పాలి

బడంగ్‌పేట, జూలై 31: బీఆర్‌ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి నీచమైన వ్యాక్యలకు నిరసనగా నేడు గురువారం మీర్‌పేట మున్సిపాలిటీలో దిష్టిబొమ్మల దహనాలు, ఆందోళన కార్యక్రమాలు చేస్తామని మీర్‌పేట మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేశ్ గౌడ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాక్యలను ఉపసంహరించుకొని భేషరతుగా క్షేమాపన చెప్పాలని.. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మహిళలను అగౌరవ పరిచిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సీఎం మాటలకు నిరసనగా ఆందోళన కార్యక్రమాలు చేపడుత్నుట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. ముఖ్యమంత్రి క్షేమాపణ చెప్పే వరకు నిరసన కార్యక్రమాలు అనేక రూపాలలో ఉంటాయన్నారు.

## వివిధ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 31: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ (ఆడియాలజీ), ఎమ్మెస్సీ (స్పీచ్ లాంగ్వేజ్ ప్యాథలజీ) కోర్సుల రెండు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, మొదటి, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 5లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ. 300 అపరాధ రుసుముతో 12 వరకు చెల్లించవచ్చన్నారు. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ కోర్సు రెండు, నాలుగు, ఆరు, ఎనిమిది, పదో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్, మొదటి, మూడు, అయిదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును ఈ నెల 12వరకు సంబంధిత కళాశాలల్లో చెల్లించాలన్నారు. రూ.300 అపరాధ రుసుముతో 17వరకు చెల్లించే అవకాశం ఉంటుందన్నారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## రీవాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ (ఏఐసీటీఈ) కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుల ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను రెండు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈ నెల 6లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ.200 అపరాధ రుసుముతో 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 8లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులు (బీసీటీసీఏ, బీహెచ్‌ఎంసీటీ) కోర్సుల పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలతో పాటు బీఫార్మసీ (పీసీఐ) పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు.

## వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏఎస్‌ఎల్‌పీ (సీబీసీఎస్) మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 9 నుంచి, ఎంబీఏ (సీబీసీఎస్) రెండు, నాలుగో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 12 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు.


కీర్తన ఫౌండేషన్ ఆశ్రమానికి బియ్యం, పప్పులు, ఆహార ధాన్యాలు అందజేస్తున్న విఠల్‌రెడ్డి, విద్యార్థులు

## పాఠశాలలోనే సేవాభావాన్ని అలవర్చుకోవాలి

వనస్థలిపురం, జూలై 31: విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సేవాభావాన్ని అలవర్చుకోవాలని నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి అన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా బుధవారం హస్తినాపురం నాగార్జున స్కూల్‌లో చారిడే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులచే సేకరించిన బియ్యం, పప్పు ధాన్యాలు, ఆహార వస్తువులను కీర్తన ఫౌండేషన్ అనాథాశ్రమానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి యేటా తమ పాఠశాలల్లో చారిటీ డేను నిర్వహిస్తున్నామన్నారు. విధివంచితులుగా ఉన్నవారికి సమాజమంతా అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారులను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్‌పర్సన్ గుమ్మకొండ రజిని విఠల్‌రెడ్డి, అకడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.విజయ్ కుమార్ రావు, ఇన్‌చార్జిలు సవిత, పుష్పలత, అరుణ, దివ్య, ప్రియాంక, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటాలి


మన్సూరాబాద్‌లోని శ్రీచైతన్య స్కూల్‌లో మొక్కలను నాటుతున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, జూలై 31: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ ఇంటికి రెండు చొప్పున మొక్కలను నాటాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి బిగ్‌బజార్ సమీపంలోని శ్రీచైతన్య స్కూల్‌లో బుధవారం నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ఆయన హాజరై విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను ప్రజలు చేపట్టాలని సూచించారు. రోజు రోజుకు కాలుష్యమయంగా మారుతున్న నగరాన్ని సంరక్షించేందుకు ఖాళీ స్థలాలు, ఇంటి పరిసరాలు, రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనుపమ, నాయకులు పాతూరి శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్బీనగర్ సర్కిల్ అధికారులు ఎల్బీనగర్ కామినేని రోడ్డుతో పాటు సీరీస్ ముందున్న రోడ్డులో రోడ్డు ఆక్రమణలను జేసీబీ సహాయంతో తొలగించారు. రోడ్డు ఆక్రమణలను తొలగించే క్రమంలో భాగంగా ఎల్బీనగర్ సర్కిల్ ఏసీపీ గజానంద్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. – ఎల్బీనగర్, జూలై 31


తాండూరుపల్లి లక్ష్మమ్మ (ఫైల్)

## మహిళ అదృశ్యం

మన్సూరాబాద్, జూలై 31: మహిళ అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, సాయి నగర్ కాలనీ, రోడ్డు నం. 3లో తాండూరుపల్లి ఇస్తారి, లక్ష్మమ్మ (45) దంపతులు నివాసముంటున్నారు. సొంత గ్రామంలో ఉన్న ఓ భూమి విషయంలో భార్యభర్తల మధ్య చిన్న గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన లక్ష్మమ్మ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త ఇస్తారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### మానసిక స్థితి సరిగాలేని..


సాంబలక్ష్మి (ఫైల్)

మానసిక స్థితి సరిగాలేని ఓ మహిళ అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, మమతానగర్ కాలనీ, సాయిశ్రేష్ట ఎన్‌క్లేవ్‌లో ఎన్నం రమణమూర్తి, సాంబలక్ష్మి (51) దంపతులు నివాసముంటున్నారు. ఏడు సంవత్సరాలుగా సాంబలక్ష్మి మానసిక స్థితి సరిగా లేదు. జూలై 30న ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం భర్త రమణమూర్తి పరిసర ప్రాంతాలతో పాటు బంధు, మిత్రుల ఇండ్లలో వెతికినా జాడ తెలియరాలేదు. భర్త రమణమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రోగాలు రాకుండా..

- వర్షాకాలం నేపథ్యంలో దోమల ద్వారా వ్యాధులు ప్రబలకుండా చర్యలు
- ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో ప్రచారం
- హయత్‌నగర్, ఎల్బీ నగర్, సరూర్‌నగర్ సర్కిళ్ల అధికారులతో సమీక్షాసమావేశం


హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో మూడు సర్కిళ్ల అధికారులతో దోమల నివారణ కోసం నిర్వహించిన సమీక్షాసమావేశంలో పాల్గొన్న ఉప కమిషనర్లు, అధికారులు

ఎల్బీనగర్, జూలై 31: వర్షాకాలం నేపథ్యంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎల్బీనగర్ జోన్‌లోని హయత్‌నగర్, ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్ల ఉప కమిషనర్లు, ఎంటమాలజీ, ప్రాజెక్ట్ అధికారులతో హయత్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో సమీక్షాసమావేశం నిర్వహించారు. హయత్‌నగర్ ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఎల్బీనగర్ సర్కిల్ ఉప కమిషనర్ జకియా సుల్తానా, సరూర్‌నగర్ సర్కిల్ ఉప కమిషనర్ సుజాత, సీనియర్ ఎంటమాలజిస్ట్ రజిని, పారిశుధ్య విభాగం డిప్యూటీ ఇంజినీర్లు నీలిమ, లావణ్య, మూడు సర్కిళ్ల ప్రాజెక్ట్ అధికారులు బలరాం, అశ్విని, విక్రాంత్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొని దోమల విషయంలో జాగ్రత్తపై ప్రజలను అప్రమత్తం చేయాలని నిర్ణయించారు. ప్రధానంగా దోమల ద్వారా వ్యాపించే చికెన్‌గున్యా, డెంగీ, మలేరియా వంటివి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాక్షన్‌ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. సేవా దృక్పథం కలిగిన విద్యార్థులను వలంటీర్లుగా ఎంపిక చేసుకుని ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మాణించారు.


కమిషనర్ రఘుకుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నరేశ్, ప్రదీప్ తదితరులు

## కాలనీల్లో సమస్యలు పరిష్కరించండి

బడంగ్‌పేట, జూలై 31: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 28వ డివిజన్‌లోని మారుతినగర్ కాలనీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ రఘుకుమార్‌కు కాలనీ అసోయేషన్ అధ్యక్షులు నరేశ్, ప్రదీప్ వినతిపత్రం అందజేశారు.


తెలంగాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం నాగోల్ నూతన కార్యవర్గసభ్యులు

## నూతన నియామకం

మన్సూరాబాద్, జూలై 31: తెలంగాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం నాగోల్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బుధవారం జైపురికాలనీలోని పోచమ్మ దేవాలయంలో నిర్వహించారు. నాగోల్ మాజీ సర్పంచ్, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం డైరెక్టర్ గోల్కొండ మైసయ్య నూతన కార్యవర్గం చేత ప్రమాణం చేయించారు. తెలంగాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంఘం నాగోల్ అధ్యక్షుడిగా డప్పు వినోద్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా కత్తుల అనిల్‌కుమార్, కోశాధికారిగా డప్పు సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా పిల్లాయిపల్లి నర్సింహ, సగ్గు వేణుగోపాల్, డప్పు సాయిరాం, గట్టు శివకుమార్, ఎడ్ల పరమేశ్, సగ్గు రాజేశ్, ఉప కోశాధికారులుగా ఎడ్ల మధుసూదన్, చిత్రం సాయి, సంయుక్త కార్యదర్శులుగా వంగ శ్రీకాంత్, నరుకుడు జనార్దన్, గట్టు హరినాథ్, పంగ రేవంత్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా చిత్రం విజయ్‌కుమార్, డప్పు కమలాకర్, జిల్లా మహేశ్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో అనంతుల రాజిరెడ్డి డప్పు వెంకటేశ్, డప్పు రాజు, నాగోల్ సుధాకరాచారి, చెరకు ప్రశాంత్‌గౌడ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం వెయ్యి రోజులు ప్రార్థనలు చేయడం అభినందనీయం


దేశ ప్రజల స్వస్థత, సంక్షేమం కోసం ప్రార్థనలు చేసిన వారిని సత్కరిస్తున్న ఎల్బీనగర్ నియోజకవర్గం క్రైస్తవ సంక్షేమ సంఘం ప్రతినిధులు

మన్సూరాబాద్, జూలై 31: కొవిడ్-19 మహమ్మారి ప్రపంచాన్ని పీడిస్తున్న సమయంలో దేశ ప్రజల స్వస్థత, సంక్షేమం కోసం ఎల్బీనగర్ నియోజకవర్గం క్రైస్తవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రార్థన యాగం బుధవారం రోజున వెయ్యి రోజులకు చేరింది. ఈ సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ బెతెస్తాకాలనీలోని చర్చిలో డాక్టర్ జాకబ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రార్థనల్లో పాల్గొన్న పలువురిని సత్కరించారు. ఈ సందర్భంగా రెవరండం యేసుపాదం మాట్లాడుతూ.. దేశ ప్రజల స్వస్థత, సంక్షేమం కోసం వెయ్యి రోజుల పాటు ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎం.దేవానంద్, బీవీ ప్రసాద్, కొత్తపల్లి జోసెఫ్, దీపిక, సన్నీ, ఆనంద్, మోసెస్, ఇస్సాకు, నవీన్, పరమేశ్వర్‌రెడ్డి, సురేశ్, యెఫ్రా, శిఖామణి తదితరలు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయమంటే.. అరెస్టులా..?


కార్పొరేటర్ శ్రీవాణిని ఆమె నివాసంలో అరెస్టు చేస్తున్న సరూర్‌నగర్ పోలీసులు

ఆర్కేపురం, జూలై 31: రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తోందని సరూర్‌నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ విమర్శించారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై మాట తప్పిన ప్రభుత్వంపై పోరాడుతున్న సరూర్‌నగర్ కార్పొరేటర్‌ను బుధవారం సరూర్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారంలోకి రావడం కోసం అమలు కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యాంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న మహిళలను అరెస్టు చేయడం సిగ్గుచేటని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు దక్కే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి పూర్తి వ్యతిరేఖత ఏర్పడిందన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి గ్యారంటీ లేదని, ఇక ఆరు గ్యారంటీలకు దిక్కెక్కడిదన్నారు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : CHEVELLA, RANGA REDDY**
**OS No. 354 of 2020**
Between:
Siddenthi Eshwaramma ... Plaintiff
VS
Siddenthi Veeraswamy & others ... Defendants
**NOTICE/SUMMONS**
To,
Mohammed saifuddin s/o Gulam Siddiqui, aged about 47 years, R/o. H.No. 16-8-244/1, New Malakpet, Hyderabad.
Sir
Please take notice/summons that the above named plaintiff has filed the above suit for partition and separate possession in respect of plaint schedule described suit land bearing Sy. No. 276/A, admeasuring AC 2-00 Gts., situated at Peddamangalaram Village, Moinabad Mandal, R.R. Dist.
In the above case you are the Defendant No. 8 in the above case and it is posted on 2-9-2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned court at 10.30 AM on 2-9-2024. Otherwise the matter will be decided in ex-parte.
(By order of the Court)
Sd/- **S. Gnaneshwar Goud,** Advocate
1-36, Himayathnagar, Moinabad Mandal. R.R. Dist. 500075,
Cell No. 6303481425, 9985522509